# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 08 సెప్టెంబరు, 2025 | పేజీలు :06


## ఉద్యోగాలు ఇప్పించడంలో ఎఐటియుసి కృషి




### కాలువ సమస్యను పరిష్కరించడంలో
# మున్సిపల్ అధికారులు విఫలం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో గల అంబేద్కర్ కాలనీ మురుగు కాలువ సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆరోపించారు. ఆదివారం బిజెపి నాయకులతో కలిసి అంబేద్కర్ కాలనీ సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కురిసిన చిన్నవర్షానికే మురుగు కాలువ వరద ప్రవాహం పెరిగిందని పేర్కొన్నారు. ఇంటి పన్నుల వసూలులో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉందని గొప్పలు చెప్పిన మున్సిపల్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.3కోట్లు స్పెషల్ గ్రాంట్ నిధులు వచ్చినప్పటికీ ఎందుకు వరద ముంపు ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయడం లేదని ప్రశ్నించారు. స్పెషల్‌గ్రాంట్‌గా వచ్చిన మూడు కోట్ల రూపాయలు ఏఏ పనులకు ఎంత ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా బిజెపి ఆద్వర్యంలో వివిధ నిరసనలు చేసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులలో చలనం లేదని పేర్కొన్నారు. తక్షణమే అభివృద్ధి కార్యక్రమాలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో స్థానిక ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బచ్చు శివన్న, గిరవేన విజేందర్, ఉడుగుల మహేందర్, వేముల జగన్, ఎగ్గని చందు, ఆకుల పోషయ్య, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్, అంబేద్కర్ కాలనీ ప్రజలు కనుమల లక్ష్మి, సులోచన, అశ్విని, భోగం లక్ష్మి, ఓదన్న, శోభ, విమల, లచ్చమ్మ తదితరులున్నారు.


### అందె జీవన్‌రావు బంగ్లాదేశ్‌లో
# గుంజీళ్లపై ప్రసంగం




**ప్రజాపక్షం/నిజామాబాద్:** రాష్ట్ర అవార్డు గ్రహీత గుంజీళ్ల జాతీయ ప్రచారకులుగా పేరొందిన అందె జీవన్‌రావు బంగ్లాదేశ్‌లో గుంజీళ్లపై ప్రసంగం చేసి ప్రశంసలందుకున్నారు. ఈనెల 6, 7లలో బంగ్లాదేశ్‌లోని రాజశాహి విశ్వవిద్యాలయంలో నిర్వహించబడుతున్న మొదటి అంతర్జాతీయ పరిశోధనా సదస్సులో సూపర్ బ్రెయిన్ యోగా ఏజ్ ఏ పెడగాజికల్ టూల్ ఫర్ సుపీరియర్ ఇంటెలెక్ట్ అండ్ వెల్ బీయింగ్ అనే అంశంపై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించి ప్రసంగించినారు. గుంజీళ్లు తీయటం భారత ఉపఖండంలోని ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్‌లలో మాత్రమే అనాధిగా ఆచారముందని, ఈ పద్ధతి సూపర్‌బ్రెయిన్ యోగా అనే కొత్త పేరుతో విశ్వవ్యాప్తం అయిందని తెలిపారు. సూపర్‌బ్రెయిన్ యోగాను మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అందరూ పాటిస్తున్నారని అందె జీవన్‌రావు అన్నారు. ఈ అంశంపై అనేక పరిశోధనలు చేయబడ్డాయని, ఆ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తన పరిశోధనలో సూపర్‌బ్రెయిన్ యోగా కుండలిని యోగా మధ్య అనుబంధాన్ని నెలకొల్పినట్లు వివరించారు. ఈ రెండింటిలో ప్రాణాయమశక్తి ప్రవాహం జరుగుతుందని ఆ ప్రాణాయామ శక్తి సహస్రారం చేరుకోగానే అక్కడ అమృతస్రావం కలుగుతుందని ఈ అమృతస్రావాన్ని శాస్త్రీయంగా మెలటోనిన్‌గా పిలుస్తారన్నారు. తన పరిశోధనలో కృత్రిమ మేధతో సూపర్‌బ్రెయిన్ యోగాను ఏకీకరణ చేసినానసం, హెడ్‌బ్యాండ్ స్మార్ట్ వాచీలతో సెన్సర్లు అమర్చడం ద్వారా శ్వాసించటం, హృదయస్పందన, కదలిక, మెదడులో జరిగే మార్పులు మొదలగు అంశాలను తెలుసుకోవచ్చునన్నారు. సూపర్‌బ్రెయిన్ యోగాను కార్పోరేట్ వెల్‌నెస్ పోగ్రాంలో పొందుపర్చటంతో ఉద్యోగులలో ఒత్తిడి తగ్గించి ఉత్పాదకతను పెంపొందించవచ్చునని అందె జీవన్‌రావు అన్నారు. సూపర్‌బ్రెయిన్ యోగా మేధోసంపన్నమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా అందె జీవన్‌రావు ప్రశంసలు అందుకున్నారు.

### 60 మంది ఉపాధ్యాయులకు
# ఉత్తమ పురస్కారాలు

జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పట్టభద్రుల ఎంఎల్‌సి చిన్న మైల్ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పురస్కారాలు




## రైతుల ఆర్తనాదాలు.. పట్టించుకోని లీడర్లు



# ట్రినిటీ బాలుర జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** ట్రినిటీ క్యాంపస్ బాయ్స్ ఫ్రెషర్స్ డే వేడుకలు కరీంనగర్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. వేడుకకు ముఖ్య అతిధిగా ట్రినిటీ వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, గ్రూప్ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. నూతనంగా వచ్చిన విద్యార్థులను స్వాగతించారు. విద్యార్థులు తలిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించడం ద్వారా జీవితంలో ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఐఐటి, నీట్‌లో సీటు సాధించడమనే లక్ష్యాన్ని బాధ్యతగా గుర్తెరగాలన్నారు. రాబోయే మెయిన్స్ పరీక్షల్లో సీటు సాధనపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ ఫీజులు డొనేషన్ లక్షల్లో ఉన్నాయని, కావున ఎప్‌సెట్‌లో మంచి మార్కులు, పది వేల లోపు ర్యాంకు సాధించితే ఇంజనీరింగ్ కోర్సుల్లో రూ.15 లక్షలు ఆదా అవుతాయని పేర్కొన్నారు. మిగిలిన సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలతో కృషి చేయాల్సిన అవసరముందన్నారు. తద్వారా తల్లిదండ్రులకు ,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సిబిఎస్ఇ పరీక్షల మాదిరిగా కొంత ముందుగానే వార్షిక పరీక్షలు నిర్వహించే ఆలోచన ఉన్నదని, కావున ఇప్పటి నుంచే ఆదిశగా సన్నద్ధం కావాలని తెలిపారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలలోనే కాదని, జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలు ఎదుర్కొనే శక్తి అన్నారు. ట్రినిటీ విద్యార్థులకు ఎల్లప్పుడూ వెంట ఉంటూ విజయానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో ఎంపిసిలో 468, 467, బైపిసిలో 438,437 మార్కులు, క్రీడా విభాగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## తల్వార్‌తో యువకుడిపై దాడి!



**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖని టూ టూన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల గ్రామం దుబ్బులపల్లి చౌరస్తా వద్ద రాహుల్ రాజు అనే యువకుడిపై తల్వార్‌తో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆదివారం రాత్రి హత్య యత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో కింద పడి ఉన్న రాజును 108 వాహనంలో గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇతడి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## తెరుచుకున్న వైన్స్‌లు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల వైన్స్‌లు వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా గత రెండు రోజుల నుంచి వైన్స్‌లు మూసి ఉన్నాయి. వైన్స్‌లు ఆదివారం సాయంత్రం తెరుచుకున్నాయి. సాయంత్రం వైన్స్‌లు తెరుచుకోవడం వల్ల మద్యం ప్రియులు వైన్స్‌ల వద్ద గుమ్మి గూడి మద్యం కొనుగోలు చేశారు.

## క్రీడా దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల మోర్తాడ్‌కు ఏనుగు దయానంద రెడ్డి సహాయంతో దాదాపు రూ.60వేల విలువ గల స్పోర్ట్స్ మెటిరియల్, క్రీడా దుస్తులను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ద్వారా బాల్కొండలో అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులు, తెలుగు రాజేశ్వర్, పాపాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ధానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మైక్ సెట్ వితరణ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలోని హనుమాన్ ఆలయానికి ధానధర్మ సమర్పణలో మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 10వేల విలువ గల మైక్ సెట్‌ను అందచేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక హనుమాన్ వద్ద గ్రామస్తులకు, ఆలయాల నిర్వహకులకు ధాన, ధర్మ, మోక్ష ట్రస్ట్ సభ్యులు వెంకట్, వివాక్ష, సుధా, మల్లికార్జున్, నరేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు, వీడిసి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అధికారికి టీఎన్జీవోల సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** పదవీ విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావి జీవితం సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని టీఎన్‌జివోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కరీంనగర్ టీఎన్జీవోల సంఘం ఆద్వర్యంలో ట్రెజరీ శాఖలో అసిస్టెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేసి చిక్కుడు రాజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్‌జివోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజయ్య 40 సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, సేవా భావంతో పనిచేసి వృత్తినే దైవంగా భావించిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. సహోద్యోగులకు అంకితభావంతో సేవచేసిన రాజయ్య స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ సంఘ కార్యకర్తగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. జీవితంలో హోదా, అధికారం శాశ్వతం కాదని, తాను చేసిన సేవలు మాత్రం చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో టిఎన్‌జివో జిల్లా కార్యదర్శి లక్ష్మ ణ్‌రావు, జిలా డిటివో నాగరాజు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కేశవరెడ్డి, మోసం అంజయ్య, డాక్టర్ అరవింద్ రెడ్డి, రామ్మోహన్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ అజ్గరుద్దీన్, శ్రీనివాస్, కొమురయ్య, నర్సయ్య, కొండయ్య తదితరులున్నారు.

## ‘రేప’ అధ్వర్యంలో ఘన సన్మానం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ అద్వర్యంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి ఉచిత ఉద్యోగాలు,వ్యవసాయం ,వ్యాపారం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచిన వారికి ఘనంగా సన్మానం చేశారు.ఇతరులకు సహాయం చేసే విషయంలో అందరికంటే ముందుగా రెడ్డి కమ్యూనిటి అండ్ ఎంప్లాయిస్ ప్రొఫేషనల్ ఏర్పాటు చేశామని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రాజబహదూర్ వెంకట రామిరెడ్డిని ఆదర్శంగా తీసుకుని ఉన్నతచదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి వ్యవసాయ రంగంలో సేంద్రియ వ్యవసాయం చేసిన వారికి న్యాయవాదవృత్తి, జర్నలిజం హోదాలలో పని చేస్తున్న వారిని ఆదివారం మండలంలోని సాధువెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. రెడ్డి సోదరులు ఐకమత్యంగా ఉంటూ ముందుకు కొనసాగాలని తెలియచేశారు. కార్యక్రమంలో రేప కన్వీనర్ మోతెదెవిరెడ్డి, జిల్లా సంక్షేమ సంఘంలో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల్‌రెడ్డి, ముత్యాలప్రభాకర్‌రెడ్డి, కోలబాపురెడ్డి, నేవూరి జగన్‌రెడ్డి, గుండాడిరాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మండల రెడ్డి సంక్షేమ అధ్యక్షలు గుండాడి వెంకట్, పాతూరి రామేశ్వర్, చందుపట్ల లక్ష్మారెడ్డి, వంగతిరుపతి,పాశం వెంకట్రాంరెడ్డి, రాంరెడ్డి, తాడప్రభాకర్ ,వెంకటనర్సింహారెడ్డి,వంగగిరిధర్‌రెడ్డి,సాధు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వసతుల కల్పకు అసద్ ఓవైసి ప్రభుత్వానికి వినతి



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పలు సమస్యలను పరిష్కరించడానికి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు కోరుట్ల ఎం ఏ రఫీ అధ్యక్షతన ఎంఐఎం పార్టీ కోరుట్ల నాయకులు ఆదివారం రోజున హైదరాబాద్‌లో దారుసలాం పార్టీ అధినేత అధ్యక్షులైన అసదుద్దీన్ ఓవైసి ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ కోరుట్లలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు సంబంధిత వైద్యులు నిపుణ్యులు లేనందున ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతన్నారని ఆసుపత్రిలో వైద్య నిపుణులు ఎంఎస్ ఆర్థో , ఎండి జనరల్ ఫిజీషియన్, ఈఎన్‌టి , ఐ స్పెషాలిస్ట్ మరియు ఇతర వైద్య నిపుణులు లేనందున ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు ఈసీజి, అల్ట్రా సౌండ్ స్కానింగ్ వివిధ డయాగ్నోస్టిక్ పరికరాలు మరియు ఇతర పరికరాలు లేనందున ప్రజలకు వైద్యంలో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. సరైన వైద్యం లేక అవస్థలు పడుతున్నారని తెలుపగా వెంటనే స్పందించిన అసదుద్దీన్ ఓవైసి రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకి ఫోన్ చేసి కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వివిధ సౌకర్యాలు కల్పించాని కోరారు. దీనికి మంత్రి వెంటనే స్పదించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కోరుట్ల చారిటీ సంస్థకు సంబంధించిన భవన నిర్మాణం కోరుట్ల గడి బురుజు ఏరియాలో ఇవ్వాలని దీనికి ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ని ఆయన కోరడం జరిగింది. ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తు బైతుల్మాల్ కోరుట్ల భవన నిర్మాణానికి వెంటనే అనుమతులు జారీచేయాలని ఏంఏం మాజీద్ హుస్సేన్ ఎంఎల్‌ఏ నాంపల్లి జిల్లా కలెక్టర్ జగిత్యాల కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఏరఫీ ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు తో పాటు పట్టణ అధ్యక్షులు తో పాటు కార్యదర్శి బ్దుల్ వాజిద్, సహాయ కార్యదర్శి అబ్దుల్ రహీం మహమ్మద్ సల్మాన్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నివాళి



**ప్రజాపక్షం/చొప్పదండి:** మండల పరిధిలోని చాకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాడి మాధవరెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మాజీ సర్పంచ్ భౌతికకాయానికి తాజా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యేతో మాజీ ఎంపిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, సదాశివరెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పెద్దెల్లి అనిల్‌లు ఉన్నారు.

## తెలంగాణ మాలమహానాడు పట్టణ అధ్యక్షుడిగా సునీల్



**ప్రజాపక్షం/చొప్పదండి:** తెలంగాణ మాలమహానాడు చొప్పదండి పట్టణ అధ్యక్షుడిగా సంబోజి సునీల్ నియామకామయ్యారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాడ శంకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్బంగా సునీల్ మాట్లాడుతూ మాల కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి కునమల్ల చంద్రయ్యలు పాల్గొన్నారు.

## కాచాపూర్ సీతారామాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో ఆదివారం ప్రఖ్యాతిగాంచిన సీతారామాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా లింగంపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా చిలువేరు మల్లేష్, కోశాధికారిగా ఇనుకొండ తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గట్టు నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అనుక్షణం కృషి చేస్తానని, భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించేలా సేవా భావంతో ఎల్లప్పుడూ అహర్నిశలు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీధర్, నాంపల్లి శ్రీధర్, ఇరుమల్ల లక్ష్మారెడ్డి, లింగంపల్లి రఘురాం రెడ్డి, భామల్లపల్లి రమేష్, చాడ ప్రకాష్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకుడిగా అవార్డ్

**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోఅమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలను గుర్తించి కోరుట్ల సోషల్ సర్వీస్ వారు ఉత్తమ సేవకుడిగా అవార్డ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఏ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది.

# పేద, మధ్యతరగతి ప్రజల ఉన్నతికి బాసట



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్నంలో ముధోల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి యువకులు జనజీవన ఫౌండేషన్ అనే పేరుతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ ముధోల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కష్టఖాలను తెలుసుకొని వారికి కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పరుస్తూ ఈ ముధోల్ నియోజకవర్గంలో ఎవరికైనా ఆక్సిడెంట్ జరిగితే వాళ్ల కుటుంబీకులకు కావలసిన వస్తువులను కల్పించడం,ఎవరికైనా రక్తం అవసరం ఉంటే వారికి రక్తం అందించడం.ఎవరికైనా చదివించలే కపోతున్నాం మా పిల్లలకి అనుకుంటే ముం దుండి ఆ పిల్లలకు చదివించడం. ప్రభుత్వం నుండి వచ్చే స్కీములను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయడం తమ పిల్లల పెళ్లి చేయలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులకు ఆదుకోవడం.ఈ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కమిటీకి గౌరవ అధ్యక్షుడు బర్ర రాజ్ కుమార్. అధ్యక్షుడు కొత్తూర్ శంకర్.ఉపాధ్యక్షుడు గాడేకర్ గంగాధర్,ప్రధానకార్యదర్శి అంబేకార్ గంగాధర్,కార్యదర్శి గాయక్వాడ్ సాయినాథ్,కోశాధికారి చిలింకార్ లక్ష్మాన్, సలహాదారుడు పూజారి లక్ష్మాన్,శ్రవణ్,గోరేకర్ సంతోష్, సంజు, ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నేడు చలో కలెక్టరెట్

**ప్రజాపక్షం/నేరడిగొండ:** రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో జరుగబొతున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలనే డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగాకలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని మండల ఇంచార్జ్ గజ్జల శంకర్ పేర్కొన్నారు.

## డిఇఒ భోజన్నకు సన్మానం



**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్ :** నిర్మల్ జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన దర్శనాల భోజన్న ని పీఆర్టీయూ తెలంగాణ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆయన మాట్లాడుతూ తాను పుట్టి పెరిగి, విద్యను అభ్యసించిన నిర్మల్ జిల్లాకు వి ద్యాశాఖాధికారిగా రావడం సంతోషంగా ఉం దని తెలిపారు. ఆయన మాట్లాడుతూ,నిర్మల్ జిల్లాను విద్య,విక్షరాస్యత,వివిధ పోటీ పరీక్షల రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టందుకు నిరంతరం కృషి చేస్తానని,తద్వారా నిర్మల్ గడ్డ రుణం తీర్చుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.జిల్లా అభివృద్ధిలో భ ఆగస్వాములు కావాలని,విద్యా సంబంధిత కార్యక్రమాలకు పీఆర్టీయూ సహకారం అందించాలని కోరారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధానకార్యదర్శి సోప్పర్వార్ శంకర్,రాష్ట్ర సహ అధ్యక్షుడు మసియుద్దీన్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్,జిల్లా గౌరవ అధ్యక్షుడు సరికొండ శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షుడు కృప, జిల్లా కార్యదర్శి ఎల్లుల్ల నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, ఎర్రన్న, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిఎస్‌టి తగ్గింపుతో ప్రజల్లో హర్షాతిరేకం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్:** దేశం, ప్రజల సంక్షేమం కోసం ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే శక్తి బీజేపికి ఉందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగించిందని భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, భాజపా సీనియర్ నాయకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ అద్యక్షులు కె. శివకుమార్, మండల అధ్యక్షుడు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌లు పాల్గొని ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన భారతదేశం గొప్ప దేశమని, దానికి ప్రధాన కారణమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా నిరంతరం మన దేశం పట్ల ఎంతో శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ముందున్న పండుగల సందర్బంగా జీఎస్టీ తగ్గింపు కావడం మరింత ఆనందాన్ని రెట్టింపు చేసిందదన్నారు. నిత్యావసర సరుకులు, ఆహార పదర్థాలపై జీఎస్టీ తగ్గడం ద్వారా పేద కుటుంబాకలు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రధానీ మోడీ ఎప్పుడు ఒక మాట చెప్పుకుంటూ వస్తారని భారతదేశం అంతా నా కుటుంబమే అని అలాంటి ప్రధాని మనకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌లోయా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వల్లపదాసు శ్రీదేవి, కిరణ్ బేబి, పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, మనోహర్ గౌడ్, వలపదాసు రమేష్, చిపకుర్తి శ్రీనివాస్, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## 30మంది యువకులు రక్తదానం

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రిలో మిలాద్ ఉన్ నబీ సందర్బంగా సిర్పూర్ (టి) వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ కమలాకర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకున్నామని రక్తదాన కార్యక్రమంలో మత బేధాలు లేకుండా హిందూ, ముస్లీం యువకులు కలిసి పాల్గొని రక్తదానం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలని అని అన్నారు. సొసైటి అధ్యక్షుడు అబ్దుల్ రషీద్ ఆద్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 30 మంది యువకులు, ఉత్సాహంగా రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడానికై ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజ్వాన్ ఉల్లా ఖాన్, షాహిద్ ఆమెర్ వైజ్, ఇల్యాజ్ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులపై ప్రభావం




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో పత్తి పంట కొనుగోలుపై రానున్న రోజుల్లో ప్రభావం పడనుందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర కమిటి సభ్యుడు భూపాల్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల కార్యదర్శులు సంకె రవి, దర్శనాల మల్లేష్‌లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పంటపై ఉన్న 11శాతం టారిఫ్‌ను సున్నాకు తేవడంతో దేశంలోని పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అమెరియా లాంటి దేశాల నుండి వచ్చే పదివేల కోట్ల పతి తదేశానికి చేరే ప్రమాదం ఉందని, దీనితో దేశంలోని రైతుల పంట ధర తగ్గుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో రైతులతో పాటు, జిన్నింగ్ మిల్లుల యజమానులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా దేశంలో యూరియా కొరత సృష్టిస్తున్నారని అన్నారు. రైతులకు యూరియా పంపిణిపై నిర్ధిష్ట విధానం లేకపోవడమే కొరతకు కారణమన్నారు. రాష్ట్ర కమిటి సభ్యుడు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పిఆర్సి కోసం చేస్తున్న ఉద్యమానికి తాము మద్దతు పలకనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, అనేక శాఖల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లోఉ ఉండడం దారుణం అన్నారు. నెల నెల వేతనాఉల చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ జిల్లాలకు ప్రాణాధారమైన అడ ప్రాజెక్టు మరమ్మత్తులు లేకపోవడంతో 45000 ఎకరాలకు గాను 4000 ఎకరాలకు కూడా సాగునీరు అందించే పరిస్థితి లేదన్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు వేల ఎకరాల్లో పంట నష్టపోయిందని,నష్టపోయిన పంటలకు వెంటనే సర్వే చేయించి పరిహారం చెల్లించాలని లేదంటే ర ఐతుల తరపున పోరాడాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దుర్గం దినకర్, కార్తీక్, రాజేందర్, ఆనంద్, టీకానంద్ పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన డెలివరీ



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో శనివారం అర్ధరాత్రి సిబ్బంది చాకచక్యంగా డెలివరీ చేశారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం వాకండి మండలంకు చెందిన భీంబాయ్ శనివారం అర్ధరాత్రి వాంకిడి హాస్పిటల్ నుండి గర్భిణి మహిళ జిల్లా ఆసుపత్రికి డెలివరికి రాగా వైద్యుడు సందేశ్ ఆధ్వర్యంలో డెలివరీ కోసం ప్రయత్నం చేశారు. అయితే మహిళకు బ్రీచ్ ప్రజెంటేషన్ (ఎదురుకాళ్లు)తో ఉండడంతో మంచిర్యాలకు పంపించే ప్రయత్నం చేశారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఆపరేషన్ చేయాల్సిన గర్భిణికి సాధారణ డెలివీరీ చేశారు. తల్లి బిడ్డి క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డెలివీరిలో ప్రధాన పాత్ర పోషించిన నర్సింగ్ అధికారిని కవ్వాల రజితకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పాప ఎదురుకాళ్లతో జన్మించడం కొంత బ్బందులు కావడంతో మంచిర్యాల జిల్లా ఆసుపత్రికి పరీక్షల కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అఫ్రిన్, ఆషియా పాల్గొన్నారు.

## బాసర ఆలయ తలుపులు మూసివేత

**ప్రజాపక్షం/బాసర:** ఆదివారం రాత్రి చంద్రగ్రహణం సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచి ఆలయ పూజారులు అమ్మవారికి పూజలు నిర్వహించిమధ్యాహ్నం అమ్మవారికి నైవేద్యం అనంతరం బాసర ఆమ్మవారి ఉప ఆలయాలు ద్వారాలు బంధనం చేశారు. చంద్ర గ్రహణం సందర్భంగా మధ్యాహ్నం ద్వారాలు మూసివేసి సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం ఆలయాల తలుపులు తెరిచి పూజల అర్జీత సేవలు,భక్తులకు దర్శనాలు కొనసాగనున్నట్లు అధికారులు, పూజారులు తెలిపారు.

## పాత పెన్షన్ వర్తింపజేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని హైకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆయన స్వగృహంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కలిసి 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా, ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని వినతిపత్రం ఇచ్చామని మహేష్‌కుమార్ సానుకూలంగా స్పందిస్తూ న్యాయమైన డిమాండ్ అని ఖచ్చితంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో 2003 పాత పోరాట సమితి నాయకులు అర్గుల సత్యం, సురేందర్, స్వప్న, విజయ్‌కుమార్, రామకృష్ణ, గుత్ప ప్రసాద్,గంగాధర్, విఠల్, మోహన్, మురళి, మహేష పాల్గొన్నారు.

## నేడు వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ధర్పల్లి :** ధర్పల్లి వరద విపత్తులో ప్రభావితమైన ప్రాంతాల్లో మెగా హెల్త్ క్యాంప్ ధర్పల్లి మండలం నడిమి తండా బీరప్ప తండాలో నిర్వహించారు. నేషనల్ సేవా డాక్టర్స్ అసోసియేషన్ (ఎన్ఎస్‌డిఎ) బంజారా డాక్టర్ల సహకారంతో సెప్టెంబర్ 8న ఉదయం 9నుంచివైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. నష్టపోయిన బాధితులకు నిత్యావసర సరుకులను అందజేశామన్నారు. వైద్యులు మోతిలాల్, హరికృష్ణ, రమేష్‌పవర్, ప్రతిభ, చంద్రకళ, మానస పాల్గొన్నారు. వరదబాధితులకు నిత్యావసర సరుకులు అందజేశామన్నారు.

## లయన్స్ క్లబ్ అవార్డులకు ఎంపిక

**ప్రజాపక్షం/ఎడపల్లి:** రాష్ట్రంలోని విద్యా రంగంలో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులు 2025 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయుల రాష్ట్ర అవార్డులకు ఎంపికయ్యారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎడపల్లి మండల ఉపాధ్యాయులు ఎంపిక కాగా వారికి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ కు చెందిన టి.నరేంద్ర కుమార్, జడ్పీహెచ్ఎస్ ఎడపల్లికి చెందిన ఏ.లక్ష్మీ నారాయణ, జడ్పీహెచ్ఎస్ ఠాణాకలాన్‌కు చెందిన ప్రదీప్ కుమార్ లు ఎంపిక కాగా వారికి లయన్స్ క్లబ్ రాష్ట్ర నాయకులు అవార్డులను అందచేశారు.

# పేద, మధ్యతరగతి ప్రజల ఉన్నతికి బాసట



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్నంలో ముధోల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి యువకులు జనజీవన ఫౌండేషన్ అనే పేరుతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ ముధోల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కష్టఖాలను తెలుసుకొని వారికి కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పరుస్తూ ఈ ముధోల్ నియోజకవర్గంలో ఎవరికైనా ఆక్సిడెంట్ జరిగితే వాళ్ల కుటుంబీకులకు కావలసిన వస్తువులను కల్పించడం,ఎవరికైనా రక్తం అవసరం ఉంటే వారికి రక్తం అందించడం.ఎవరికైనా చదివించలేకపోతున్నాం మా పిల్లలకి అనుకుంటే ముం దుండి ఆ పిల్లలకు చదివించడం. ప్రభుత్వం నుండి వచ్చే స్కీములను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయడం తమ పిల్లల పెళ్లి చేయలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులకు ఆదుకోవడం.ఈ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కమిటీకి గౌరవ అధ్యక్షుడు బర్ర రాజ్ కుమార్. అధ్యక్షుడు కొత్తూర్ శంకర్.ఉపాధ్యక్షుడు గాడేకర్ గంగాధర్,ప్రధానకార్యదర్శి అంబేకార్ గంగాధర్,కార్యదర్శి గాయక్వాడ్ సాయినాథ్,కోశాధికారి చిలింకార్ లక్ష్మమాన్, సలహాదారుడు పూజారి లక్ష్మమాన్,శ్రవణ్,గోరేకర్ సంతోష్, సంజు, ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నేడు చలో కలెక్టరెట్

**ప్రజాపక్షం/నేరడిగొండ:** రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో జరుగబొతున్న వృద్దులు, వితంతువులు, వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలనే డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగాకలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని మండల ఇంచార్జ్ గజ్జల శంకర్ పేర్కొన్నారు.

## డిఇఒ భోజన్నకు సన్మానం



**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్ :** నిర్మల్ జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన దర్శనాల భోజన్న ని పీఆర్టీయూ తెలంగాణ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆయన మాట్లాడుతూ తాను పుట్టి పెరిగి, విద్యను అభ్యసించిన నిర్మల్ జిల్లాకు వి ద్యాశాఖాధికారిగా రావడం సంతోషంగా ఉం దని తెలిపారు. ఆయన మాట్లాడుతూ,నిర్మల్ జిల్లాను విద్య,విక్షరాస్యత,వివిధ పోటీ పరీక్షల రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టందుకు నిరంతరం కృషి చేస్తానని,తద్వారా నిర్మల్ గడ్డ రుణం తీర్చుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.జిల్లా అభివృద్ధిలో భ ఆగస్వాములు కావాలని,విద్యా సంబంధిత కార్యక్రమాలకు పీఆర్టీయూ సహకారం అందించాలని కోరారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధానకార్యదర్శి సోప్పర్వార్ శంకర్,రాష్ట్ర సహా అధ్యక్షుడు మసియుద్దీన్,రాష్ట ఉపాధ్యక్షుడు సురేష్,జిల్లా గౌరవ అధ్యక్షుడు సరికొండ శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షుడు కృప, జిల్లా కార్యదర్శి ఎల్లుల్ల నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, ఎర్రన్న, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిఎస్‌టి తగ్గింపుతో ప్రజల్లో హర్షాతిరేకం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్:** దేశం, ప్రజల సంక్షేమం కోసం ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే శక్తి బీజేపికి ఉందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగించిందని భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, భాజపా సీనియర్ నాయకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కాగజ్నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ అధ్యక్షులు కె. శివకుమార్, మండల అధ్యక్షుడు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌లు పాల్గొని ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన భారతదేశం గొప్ప దేశమని, దానికి ప్రధాన కారణమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా నిరంతరం మన దేశం పట్ల ఎంతో శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ముందున్న పండుగల సందర్భంగా జీఎస్టీ తగ్గింపు కావడం మరింత ఆనందాన్ని రెట్టింపు చేసిందదన్నారు. నిత్యావసర సరుకులు, ఆహార పదర్థాలపై జీఎస్టీ తగ్గడం ద్వారా పేద కుటుంబాకలు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రధానీ మోడీ ఎప్పుడు ఒక మాట చెప్పుకుంటూ వస్తారని భారతదేశం అంతా నా కుటుంబమే అని అలాంటి ప్రధాని మనకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌లోయా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వల్లపదాసు శ్రీదేవి, కిరణ్ బేబి, పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, మనోహర్ గౌడ్, వలపదాసు రమేష్, చిపకుర్తి శ్రీనివాస్, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## 30మంది యువకులు రక్తదానం

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రిలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా సిర్పూర్ (టి) వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ కమలాకర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకున్నామని రక్తదాన కార్యక్రమంలో మత బేధాలు లేకుండా హిందూ, ముస్లీం యువకులు కలిసి పాల్గొని రక్తదానం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలని అని అన్నారు. సొసైటి అధ్యక్షుడు అబ్దుల్ రషీద్ ఆద్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 30 మంది యువకులు, ఉత్సాహంగా రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడానికై ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజ్వాన్ ఉల్లా ఖాన్, షాహిద్ ఆమెర్ వైజ్, ఇల్యాజ్ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులపై ప్రభావం




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో పత్తి పంట కొనుగోలుపై రానున్న రోజుల్లో ప్రభావం పడనుందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర కమిటి సభ్యుడు భూపాల్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల కార్యదర్శులు సంకె రవి, దర్శనాల మల్లేష్‌లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పంటపై ఉన్న 11శాతం టారిఫ్‌ను సున్నాకు తేవడంతో దేశంలోని పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అమెరియా లాంటి దేశాల నుండి వచ్చే పదివేల కోట్ల పతి తదేశానికి చేరే ప్రమాదం ఉందని, దీనితో దేశంలోని రైతుల పంట ధర తగ్గుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో రైతులతో పాటు, జిన్నింగ్ మిల్లుల యజమానులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా దేశంలో యూరియా కొరత సృష్టిస్తున్నారని అన్నారు. రైతులకు యూరియా పంపిణిపై నిర్ధిష్ట విధానం లేకపోవడమే కొరతకు కారణమన్నారు. రాష్ట్ర కమిటి సభ్యుడు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పిఆర్సి కోసం చేస్తున్న ఉద్యమానికి తాము మద్దతు పలకనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, అనేక శాఖల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లోఉ ఉండడం దారుణం అన్నారు. నెల నెల వేతనాఉల చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ జిల్లాలకు ప్రాణాధారమైన అడ ప్రాజెక్టు మరమ్మత్తులు లేకపోవడంతో 45000 ఎకరాలకు గాను 4000 ఎకరాలకు కూడా సాగునీరు అందించే పరిస్థితి లేదన్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు వేల ఎకరాల్లో పంట నష్టపోయిందని,నష్టపోయిన పంటలకు వెంటనే సర్వే చేయించి పరిహారం చెల్లించాలని లేదంటే ర ఐతుల తరపున పోరాడాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దుర్గం దినకర్, కార్తీక్, రాజేందర్, ఆనంద్, టీకానంద్ పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన డెలివరీ



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో శనివారం అర్ధరాత్రి సిబ్బంది చాకచక్యంగా డెలివరీ చేశారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం వాకండి మండలంకు చెందిన భీంబాయ్ శనివారం అర్ధరాత్రి వాంకిడి హాస్పిటల్ నుండి గర్భిణి మహిళ జిల్లా ఆసుపత్రికి డెలివరికి రాగా వైద్యుడు సందేశ్ ఆధ్వర్యంలో డెలివరీ కోసం ప్రయత్నం చేశారు. అయితే మహిళకు బ్రీచ్ ప్రజెంటేషన్ (ఎదురుకాళ్లు)తో ఉండడంతో మంచిర్యాలకు పంపించే ప్రయత్నం చేశారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఆపరేషన్ చేయాల్సిన గర్భిణికి సాధారణ డెలివీరీ చేశారు. తల్లి బిడ్డి క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డెలివీరిలో ప్రధాన పాత్ర పోషించిన నర్సింగ్ అధికారిని కవ్వాల రజితకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పాప ఎదురుకాళ్లతో జన్మించడం కొంత బ్బందులు కావడంతో మంచిర్యాల జిల్లా ఆసుపత్రికి పరీక్షల కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అఫ్రిన్, ఆషియా పాల్గొన్నారు.

## బాసర ఆలయ తలుపులు మూసివేత

**ప్రజాపక్షం/బాసర:** ఆదివారం రాత్రి చంద్రగ్రహణం సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచి ఆలయ పూజారులు అమ్మవారికి పూజలు నిర్వహించిమధ్యాహ్నం అమ్మవారికి నైవేద్యం అనంతరం బాసర అమ్మవారి ఉప ఆలయాలు ద్వారాలు బంధనం చేశారు. చంద్ర గ్రహణం సందర్భంగా మధ్యాహ్నం ద్వారాలు మూసివేసి సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం ఆలయాల తలుపులు తెరిచి పూజల అర్జీత సేవలు,భక్తులకు దర్శనాలు కొనసాగనున్నట్లు అధికారులు, పూజారులు తెలిపారు.

## పాత పెన్షన్ వర్తింపజేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని హైకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆయన స్వగృహంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కలిసి 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా, ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని వినతిపత్రం ఇచ్చామని మహేష్‌కుమార్ సానుకూలంగా స్పందిస్తూ న్యాయమైన డిమాండ్ అని ఖచ్చితంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో 2003 పాత పోరాట సమితి నాయకులు అర్గుల సత్యం, సురేందర్, స్వప్న, విజయ్‌కుమార్, రామకృష్ణ, గుత్ప ప్రసాద్,గంగాధర్, విఠల్, మోహన్, మురళి, మహేష పాల్గొన్నారు.

## నేడు వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ధర్పల్లి :** ధర్పల్లి వరద విపత్తులో ప్రభావితమైన ప్రాంతాల్లో మెగా హెల్త్ క్యాంప్ ధర్పల్లి మండలం నడిమి తండా బీరప్ప తండాలో నిర్వహించారు. నేషనల్ సేవా డాక్టర్స్ అసోసియేషన్ (ఎన్ఎస్‌డిఎ) బంజారా డాక్టర్ల సహకారంతో సెప్టెంబర్ 8న ఉదయం 9నుంచివైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. నష్టపోయిన బాధితులకు నిత్యావసర సరుకులను అందజేశామన్నారు. వైద్యులు మోతిలాల్, హరికృష్ణ, రమేష్‌పవర్, ప్రతిభ, చంద్రకళ, మానస పాల్గొన్నారు. వరదబాధితులకు నిత్యావసర సరుకులు అందజేశామన్నారు.

## లయన్స్ క్లబ్ అవార్డులకు ఎంపిక

**ప్రజాపక్షం/ఎడపల్లి:** రాష్ట్రంలోని విద్యా రంగంలో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులు 2025 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయుల రాష్ట్ర అవార్డులకు ఎంపికయ్యారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులకు ఎడపల్లి మండల ఉపాధ్యాయులు ఎంపిక కాగా వారికి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ కు చెందిన టి.నరేంద్ర కుమార్, జడ్పీహెచ్ఎస్ ఎడపల్లికి చెందిన ఏ.లక్ష్మి నారాయణ, జడ్పీహెచ్ఎస్ ఠాణాకలాన్‌కు చెందిన ప్రదీప్ కుమార్ లు ఎంపిక కాగా వారికి లయన్స్ క్లబ్ రాష్ట్ర నాయకులు అవార్డులను అందచేశారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శి పరామర్శ



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ పట్టణ కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎండీ దస్తగిర్ చెల్లె ఎండీ షమీం సుల్తానా అనారోగ్యంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. దీంతో ఆమె మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శేఖర్, నాయకులు గోపి, ప్రకాశ్, విజేందర్, రాజు, ఖదీర్, రఫిక్, కమాల్, వసీం, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రక్తదాన శిబిరం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎకె మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అబ్దుల్ ముఈజ్ ధన్యవాధాలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఏకే మెమోరియల్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ మజీద్ అప్సర్ ఇంటి వద్ద మహా రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ధనురలో సిసి కెమెరాల ఏర్పాటు



**ప్రజాపక్షం/టేక్మాల్ :**టేక్మాల్ మండలం ధనుర గ్రామంలో నేరాల నియంత్రణతో పాటు భద్రత కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్ఐ రాజేష్ సూచనల మేరకు విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజా యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన కూడలిలలో, చౌరస్తాలలో కెమెరాలను అమర్చారు. గ్రామంలో భద్రతా చర్యలకు తోడ్పడుతూ రాజా యూత్ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని ఎస్సై రాజేష్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గౌతం రాజ్, గ్రామ పెద్దలు ప్రశంసలు కురిపించారు. స్థానిక ఎస్సై రాజేష్ ప్రత్యేకంగా రాజా యూత్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రాజా యూత్ సభ్యులు దస్తగిరి, అంజన్న, అభిషేక్, శ్రీను, దుర్గాప్రసాద్, వెంకటేష్, మల్లేశం, సన్నీ, మహేష్, సుదర్శన్, కిషోర్, మధు, ప్రణీత్, కన్నా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ఆదివారం రోజున ఖిలా వరంగల్ మ ధ్యకోట మసీద్ ఆవరణలో మిలాదుల్ నబి సందర్భంగా మరియు మమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భం గా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ మైనార్టీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు కొనసాగుతానని, మైనార్టీల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు కొనసాగుతామని, ఈ మధ్యకాలంలో ఈ ప్రాంతంలో రెండు అషుర్ ఖానాలను కూడా (మొహరం పండుగ జరుపుకునే ప్రాంతాలు) నిర్మించామని, అదేవిధంగా మసీదు కాంపౌండ్ వాల్ మరియు గే ట్ ను నిర్మించడం జరిగింది. అదేవిధంగా జెండా గద్దె నిర్మాణాలు కూడా చేపించడం జరిగింది, కబ్రస్థాన్ లో హైమాస్ లైట్ మరియు బోర్ వేయించడం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి నల్లా నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్న సందర్భాలను దృష్టిలో ఉంచుకొ ని ఈ ప్రాంతానికి ప్రత్యేకంగా పైప్ లైన్ ను ఏర్పాటు చేసి బత్రాజులవాడ మైనార్టీ కాలనీకి( సౌదాగర్ మేళ) వారికి నీ టి వసతిని కూడా కల్పించడం జరిగింది. ఇంకా ఈ ప్రా ంతంలో అభివృద్ధి చేయడానికి మీ సహాయ సహకారాలతో ముందు ఉంటానని తెలియజేస్తూన్నాను ఇట్టి కార్యక్రమ ంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీక్, గౌస్, సిరాజుద్దీన్ అష్రాఫ్‌లతో పాటు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుమనమ్మ పార్థివ దేహానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే నివాళి



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిదిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి .రవీందర్ తల్లి సుమనమ్మ అనారోగ్యంతో రణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొని మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి ఆదివారం తిప్పనగుల్ల గ్రామానికి చేరుకొని సుమనమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రవీందర్ ను పరామర్శించి మనో ధైర్యాన్ని తెలిపారు. నమ్మ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. అదే విధంగా నార్ల పూర్ గ్రామానికి చెందిన బెజనమైన అనసూయ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. వీరి వెంట మండల అధ్యక్షుడు పరిపటి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ .గోపరి.నర్సింలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు.అబ్దుల్ సొసైటీ ,మాజీ చైర్మన్.కిష్ట రెడ్డి, నాయకులు యాదగిరి స్వామి, వెంకటస్వామి గౌడ్,రంజిత్ గౌడ్, నాయిని .లక్ష్మణ్ నరేందర్ , అజీజ్, ఉన్నారు.


## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

### సిద్దిపేట జిల్లా టిఎన్‌జిఒ అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జిల్లాలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్, టిఎన్‌జిఒజిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట టిఎన్‌జిఒ భవన్‌లో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు పనివత్తిడితో తీవ్రమైన మానసిక వేదనను అనుభవిస్తూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యదర్శుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను త్వరగా ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 18 నెలలుగా గ్రామంలో పెట్టినటివంటి ఖర్చులకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వకపోవటం బాధకరమైన విషయమన్నారు. పెండింగ్ బిల్లులను త్వరగా ఇప్పించేందుకు రాష్ట్ర మంత్రులతో పాటు సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు సైతం ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులను అధికారులు ఇబ్బందులు పెట్టడం మూలంగా తీవ్ర వేదనకు గురిచేయటంతో మానసికంగా ఆవేదనకు గురవుతున్నారన్నారు. గ్రామంలో జరుగుతున్న ప్రతి పనిని సైతం కార్యదర్శులు చేయటం , ఒక్కోక్క కార్యదర్శి రెండు,మూడ గ్రామాలు ఉండటం వల్ల రెండు గ్రామాలకు ఉద్యోగి హాజరుకావటం ఏరకంగా సాధ్యమో అధికారులు ఆలోచించాలన్నారు. చిన్న చిన్న విషయాలకు సస్పెన్షన్ చేయటం వల్ల వారు మానసికంగా కృంగిపోతున్నారన్నారు. సస్పెన్షన్‌కు గురైన పంచాయతీ కార్యదర్శులకు త్వరలో సస్పెన్షన్ ఎత్తివేసి తిరిగి విధుల్లో కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క గ్రామపంచాయతీకి ఒక్క కార్యదర్శి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలనుటిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేవిధంగా సిద్దిపేట టిఎన్‌జిఒ శాఖ కృషిచేస్తుందన్నారు. గత బతుకమ్మ పండుగలో పెట్టిన ఖర్చులు ఇప్పటివరకు విడుదల కాలేదని,రాబోవు పండుగలకు నిధులు విడుదల చేయాలని, పారిశుధ్య నిర్వహణకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆకారణంగా చేసిన సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేసి, ఇతర డిపార్టుమెంట్ల నుండి ఉపశమనం కల్గించాలన్నారు. నిధులు విడుదల చేయకుంటే పనులు చేయలేమని పంచాయతీ కార్యదర్శులు స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి విక్రం రెడ్డి, బలరాం, వికాస్‌రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యాయమ ఉపాధ్యాయుడిగా కుకునూరుపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు



**ప్రజాపక్షం/కొండపాక:** ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతి నిర్వహించిన ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్ అవార్డు అందుకున్నాడు ఎంతో మంది విద్యార్థులను క్రీడా నైపుణ్యం పెంపొందించి జిల్లా రాష్ట్ర స్థాయి పోటిల్లో బహుమతులు పొందడానికి కృషి చేసినందుకు రాజకుమార్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారు. అందుకుగాను లయన్స్ క్లబ్ వారు ఆయనని ఘనంగా సత్కరించారు.రాజ్ కుమార్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల ఎంఈఓ బచ్చలి సత్తయ్య అభినందించారు

## చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండలంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించాలని రజక సంఘం కన్నాయిగూడెం మండల అధ్యక్షులు పైడాకుల సమ్మయ్య ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గణేష్ కు వినతి పత్రం అందచేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్సి నంబర్ 1773, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (పోల్ బి)డిపార్ట్మెంట్ 15,09,2022, ప్రకారం సెప్టెంబర్ 10, మరియు సెప్టెంబర్ 26, వర్ధంతి, జయంతి, కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు జారీచేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రమేష్, శ్రీరాముల సందీప్,ముక్కెర సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ

**ప్రజాపక్షం/మంగపేట :**మండలంలో పారదర్శకంగా రైతులకు యూరియా పంపిణీ కొనసాగుతుంది ఆదివారం సెలవు దినం అయినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మండలంలో ఉన్న అగ్రోస్ రైతు సేవ కేందర్ం నుండి యూరియా రైతులకు ఆధార్ కార్డుతో ఫింగర్ ప్రింట్ అనుసంధానంతో ప్రభుత్వ నిబంధన మేరకు ఒక రైతుకు మూడు నుంచి నాలుగు యూరియా బస్తాలు అందిస్తున్నారు. మండలంలో ఉన్న రైతులకు యూరియా కొరత లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్క ప్రణాళికల తో దేశానికి అన్నం పెట్టె రైతన్నాలకు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నుండి యూరియా పంపిణీ చూసి రైతుల కళ్ళల్లో ఆనందానికి అవధులులేవు ఈ సందర్భంగా రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లూరు శ్రీ లక్ష్మినృసింహుడి ఆలయం మూసివేత



**ప్రజాపక్షం/మంగపేట :**తెలంగాణ రాష్టంలో యాదగిరిగుట్ట తర్వాత రెండవ యాదగిరిగుట్ట పిలువబడే స్వయంబుగా వెలసిన పుణ్యక్షేత్రం మల్లూరు హేమచలం గుట్ట శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయం ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్బంగా స్వామివారి గర్భ ఆలయం ఉపాలయాలు నైవేద్యం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ద్వారా బంధనం చేసి ఆలయ తలుపులు ముసివేసినారు తిరిగి దేవాలయం సోమవారం సంప్రోక్షణ శుద్ధి అనంతరం ఆలయంలోకి స్వామివారి దర్శనం కొరకు భక్తులకు యధావిధిగా ప్రవేశం కొనసాగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, అర్చకులు పవన కుమారచార్యులు ఈశ్వర్ చంద్ శర్మ, మీడియా ప్రకటన ద్వారా తెలియజేసారు.

## పట్టపగలు సైకిల్ ఎత్తుకెళ్లిన కుర్రోడు



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో హై స్కూల్ సెంటర్లో వేములపల్లి శ్రవణ్ కిరాణం షాప్ ముందు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తన కుమారుడు పెట్టిన గేర్ సైకిల్ ను ఒక కుర్రోడు పట్టపగలే దొంగలించిన దృశ్యాలను తన సిసి కెమెరాల ద్వారా చూసిన వేములపల్లి శ్రవణ్ కుమార్ మండలం లోని పలు సోషల్ మీడియా గ్రూపుల్లో కుర్రోడు సైకిల్ ఎ త్తుకెళ్లి దృశ్యాలు పెట్టి అందర్నీ అభ్యర్థిస్తున్నాడు. ఎవరో ఈ బాబు చె ప్పండి, మా సైకిల్ ఎలాగైనా ఇప్పించండి, అంటున్నడు.ఈ దృశ్యాలు పలు సోషల్ మీడియా గ్రూపులలో చెక్కర్లు కొడుతున్నాయి.

## ఉత్తమ ఉపాధ్యాయులకు మున్నూరుకాపు సంఘం నాయకుల సన్మానం

**ప్రజాపక్షం/ నర్సంపేట:** మున్నూరు కాపులు విద్యారంగంలో ముందుండాలని నర్సంపేట మున్నూరు కాపు పటేల్ పరపతి సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్ అన్నారు. ఆదివారం నర్సంపేటలో మున్నూరు కాపు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యాయులుగా ఎంపికైన మున్నూరు కాపు కులానికి శ్రీరామ్ శెట్టి రాజ్యలక్ష్మి, లక్కాకుల రమేష్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు వివిధ ఉద్యోగాలలో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల బిక్షపతి, పరాచీకపు సదానందం, గందె చంద్రమౌళి, నూకల కృష్ణమూర్తి, వాసంశెట్టి సంపత్‌రావు, శీలం రమేష్, గంద్రాతి రమేష్, కడారి కుమారస్వామి, బండి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ధరావత్ దేవి సింగ్‌ను సన్మానించిన బంజార గ్రామస్థులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: బంజార గ్రామానికి చెందిన ధరావత్ దేవ్‌సింగ్ హైధరాబాద్‌లోని జేఎన్‌టీయూహెచ్‌లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టర్ పట్టా పొందాడు. దీంతో బంజారా గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ దేవ్‌సింగ్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచంద్రు నాయక్, సోమయ్య, శేఖర్, రాజేందర్, కర్ణాకర్, వీరన్న, మహేందర్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 8న ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి మహాధర్నా



**ప్రజాపక్షం/ములుగు:**సెప్టెంబర్ 8న ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి మహాధర్నాను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం విహెచ్‌పిఎస్ దామెర స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కరుణాకర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టో వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు ఉన్న దాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతువుల, వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని మీ కాలయాపన తోని పరిపాలన కొనసాగుతుందని చేయూత పెన్షన్‌దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు రూ.4వేలు, వితంతువులకు, గీతా కార్మికులకు 4వేలు, వికలాంగులకు 6వేలు చెల్లించి 20 నెలల బకాయిని వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానాన్ని చూరగొనాలని లేని పక్షంలో ఈ నెల 8న ములుగు కలెక్టర్ ముట్టడి పెద్దయెత్తున జరుగుతుందని అన్నారు. ఈ ధర్నాకు పెద్దయెత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లెల రాంబాబు, గూడూరు మనెమ్మ, మల్లెల బుచ్చమ్మ, మల్లెల కొమురమ్మ, కొప్పుల బుచ్చయ్య, కొప్పుల సారయ్య, కోరం మల్లయ్య, ఎలక సురబాక బిక్షపతి, కోరం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్‌లో ముగిసిన గణేష్ నిమజ్జనం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జన ప్రక్రియ పూర్తి చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శుక్ర రం ప్రారంభమైన ఈ నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఉ దయం చిన్న వడ్డేపల్లి చెరువులో చివరి గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేయడంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందన్నారు. ఏడాది వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6619 విగ్రహాలు నిమర్జనం కాగా ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 2766, ఈస్ట్ జోన్ పరిధిలో 2190, వెస్ట్ జోన్ పరిధిలో 1963 గణేష్ విగ్రహాలు వివిధ చెరువుల్లో నిమజ్జనం చేయబడ్డాయని చెప్పారు. నిమజ్జన కార్యక్రమంతో శోభాయాత్ర ను ప్రశాంతంగా నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో శ్రమించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేస్తూ, అలాగే ఇతర ప్రభుత్వ విభాగాలకు అధికారులు, సిబ్బంది పని అభినందనీయమని. అలాగే పోలీసుల నిబంధనలు పాటిస్తూ నవరాత్రి, నిమర్జనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి కావడంలో పూర్తి స్థాయిలో సహకరించినందుకు గణేష్ నవరాత్రి నిర్వాహకులు, అన్ని వర్గాల ప్రజలకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## శ్యామల్ నాయక్‌ను బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడి పరామర్శ



**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సాంస్కృతిక కార్యదర్శి రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పోరిక శ్యామల్ నాయక్ అనారోగ్యానికి గురై తన ఇంటి వద్ద చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న సందర్బంగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు పరామర్శించారు. ఆయన వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఒజ్జల ఓదెలు, సురేష్, కవ్వంపల్లి బాబు, లంబాల హక్కుల పోరాట సమితి నాయకులు కుమార్ పాద్య, మాజీ సర్పంచ్ జగన్, మధుస్వామి, పాలియా సారయ్య, తదితరులు ఉన్నారు.

## దండు మోహన్‌కు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని విజయలక్ష్మి కాలనీ చెందిన అడ్వకేట్ దండు మోహన్ కుమార్తె దండు మౌళిక ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా ఆదివారం ఆమె దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే,వి శ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని దండు మౌళిక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దండు మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే పరామర్శించిన వారిలో న్యాయవాదులు గుడిమల్ల రవి, బండి మొగిలి, రిటైర్డ్ ఇరిగేషన్ ఈఈ చిట్టిబాబు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మదు, వివిధ సంఘాల నాయకులు బైరి నిరంజన్, జిలుకర శ్రీనివాస్, సునిల్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్‌పాల్గొన్నారు.

## గట్టు మహేష్ బాబుకు సన్మానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో శ్రీ శాంతి కృపా సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణలో కళారంగాలలో సేవలందించిన వారికి అందించే కాకతీయ కళా పురష్కారంతో గట్టు మహేష్ బాబును సన్మానించడం జరిగింది. ఈ సన్మానంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ డాక్టరు శ్రీకాంతేంద్ర స్వామి, శాసన డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, పెంట సురేష్ కుమార్, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు గంగు ఉపేంద్ర శర్మ, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, నాయకులు ఈగ మల్లేష్, కూచిపూడి పద్మ, సినిమా కళాకారుడు రఘు, నరేందర్, రఘు, కళాకారులు పాల్గొనడం జరిగింది.

## లంబాడీల రిజర్వేషన్ చట్టబద్ధమే

### మాజీ ఎంపి ప్రొఫెసర్ సీతారాంనాయక్



**ప్రజాపక్షం/ నర్సంపేట:** లంబాడీల రిజర్వేషన్ చట్టబద్ధమే మాజీ ఎంపి ప్రొఫెసర్ సీతారాంనాయక్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీగా వచ్చి ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో లంబాడీల ఆత్మగౌరవ సభ ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, సోయం బాబూరావు లంబాడి, కోయ, గుండోల మధ్య చిచ్చుపెట్టి జాతి ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఏకంగా లంబాడీలు బంజారాలు, సుగాలీలు, వీరు ఎస్టీలు కారు అని చెప్పి తెలంగాణ హైకోర్టులో అప్పీలు వేశారు. తెలంగాణ హైకోర్టులో కొట్టివేయబడిందని, తిరిగి సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని, వెంటనే స్పందించిన సుప్రీంకోర్టు ఆయా తెలుగు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకనే తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు ప్రమాదం పొంచి ఉందని, ఈ విషయంపై లంబాడీలు, బంజారాలు, సుగాలీలు పిలువబడే మనం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందన్నారు. మనం మేలుకోకపోతే రాబోయే భవిష్యత్ తరాలకు ప్రమాదం పొంచి ఉంది. అందుకని గోండు, కోయ, లంబాడి కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా ఎదగాలని దురుద్దేశంతో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్‌రావు అదిలాబాద్ నుంచి కాంగ్రెస్ నాయకుడు సోయం బాబురావు కుట్ర చేస్తున్నారు .వాస్తవంగా భారత రాజ్యాంగం ఆర్టికల్ 342 సవరణ ప్రకారం జీవో ఎంఎస్ నెంబర్ 149 మే 3 1978లో భారత పార్లమెంట్‌లో చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీలుగా చేర్పించి, గుర్తించబడ్డామన్నారు. దీనిని రాజకీయ స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి ఇద్దరు నాయకులు పనిగట్టుకుని లంబాడి జాతి ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా వీళ్ళు దొంగతనంగా చేర్చబడ్డారు. డాక్టర్ ఉదయ్ సింగ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, డాక్టర్ మనోజ్ లాల్, బానోత్ సారంగపాణి నాయక్, జాటోతు చేతిరామ్, డాక్టర్ రాజ్ కుమార్,రమేష్ నాయక్, శంకర్ నాయక్,పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి గ్రామస్థులు సమిష్టి నిర్ణయంతో చందాలు పోగు చేసి ఆదుకున్నారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండాయిలుపల్లి గ్రామానికి చెందిన రేశోజ్ రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు . రాజయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఆస్పత్రిలో 2 లక్షలు ఖర్చు చేసిన ఫలితం దక్కక పోవడంతో అప్పుల పాలు అయినారు . ఇదిచూసిన గ్రామస్థులు ఆదుకోవాలని నిర్ణయించుకుని ఇంటింటికి చందాలు వసూలు చేసిమృతుని భార్యకు అప్పగించారు . మాజీ సర్పంచు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు .

## ప్రభుత్వ బిసి కళాశాల హాస్టల్‌లో ఉచిత వైద్య శిబిరాలు



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా భీమారంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ టి. విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజితవెంకన్న లతో కలిసి కుడా మాజీ చైర్మన్, ఓబీసీ అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. భీమారంలోని బిసి వసతి గృహంలో ఉన్న 130 మంది విద్యార్థినిలకు ఉచితంగా గైనిక్,థైరాయిడ్,దంత, జనరల్ పరీక్షలు చేసి వారికి సరిపడా మందులను పంపిణీ చేసారు. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. నిరుపేద బీసీల కుటుంబాలకు చెందినటువంటి విద్యార్థునిలకు ఓబీసీ ఉచితవైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నటువంటి బాలికలకు కార్పొరేట్ స్థాయి డాక్టర్ లతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు అవుతున్నా ఇంకా బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వెనకబడే ఉన్నారని అన్నారు. బీసీ పిల్లల విద్యా, ఉపాధి కోసం ఎంత వరకు అయినా పోరాటం చేస్తామని చెప్పారు. చదువు, ప్రతిభ ఉన్న బీసీ విద్యార్థినిలకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. బీసీ హాస్టల్ చదువుకుంటున్న బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే తన వంతుగా సమస్య లను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని బీసీ హాస్టల్ లలో మెగా హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఒక చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి. విజయలక్ష్మి ,జాయింట్ సెక్రెటరీలు ఎం. ఎన్. మూర్తి,కే. నాగరాజు, హాస్టల్ వార్డెన్ ప్రియాంక పాల్గొన్నారు. ఓబిసి ఆర్గనైజేషన్ నేతృత్వంలో జరిగిన మెడికల్ క్యాంపులో డాక్టర్ మేఘన (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ ఆశాదేవి (ఆప్తోలజిస్ట్), డాక్టర్ మోహన్ కృష్ణ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ శృతిక (డెంటల్ ఫిజీషియన్), డాక్టర్ లక్ష్మి ప్రసాద్ (న్యూరో సర్జన్), డాక్టర్ విజయ లక్ష్మి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ హరీష్ యాదవ్ (ఫిజియోథెరపీ, సైకాలజిస్ట్), డాక్టర్ శంతన్ గుజ్జుల ( ఆర్థోపెడిషన్), డాక్టర్‌సౌమ్యగుజ్జుల(గైనకాలజిస్ట్),డాక్టర్ల బృందంవిద్యార్థులకు వైద్య సేవలు అందించి ంది.